ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 28.08.2025 సమయం 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో వరద పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద ప్రభావిత జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు.
2. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి.
3. వరద పరిస్థితిని ఎదుర్కోవడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బి.ఆర్.ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు ఆరోపించారు.
4. రాగల 24 గంటల్లో నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించి, ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

LEAD CM

రాష్ట్రంలో వరద పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మెదక్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాలు తీవ్రంగా నష్టపోయాయి. రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. వరద నీటిలో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి పోలీసులు, విపత్తు స్పందన దళం, జాతీయ విపత్తు స్పందన దళం, అగ్నిమాపక దళ సిబ్బంది, ఇతర బృందాలు ముమ్మరంగా శ్రమిస్తున్నాయి. కామారెడ్డి, నిర్మల్, మెదక్, సిద్దిపేట్ జిల్లాల్లో భారీగా వర్షపాతం నమోదైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఆయా జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు వరద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మెదక్, కామారెడ్డి నిజాంసాగర్ ప్రాజెక్టు, పెద్దపల్లి జిల్లాలు, ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాంతాల్లో ఈ సాయంత్రం ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే జరిపారు.

SDP

SEETHAKKA

కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల వల్ల సాధారణ జనజీవనం అస్తవ్యస్థమైంది. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ తో కలిసి ఈరోజు జి.ఆర్.కాలని, హౌసింగ్ బోర్డు కాలనీతో సహా, వరద ముంపు ప్రాంతాలను సందర్శించి, అక్కడ బాధిత ప్రజలతో సంభాషించారు. ఎన్నడూ లేనంతగా మొట్టమొదటిసారి కామారెడ్డి అత్యంత భారీ వరదల్లో చిక్కుకుంది. హైదరాబాద్ – నాగ్ పూర్ల మధ్య అడ్లూర్, క్యాసంపల్లి గ్రామాల సమీపంలో 44వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కరీంనగర్, హైదరాబాద్, నిజాంసాగర్ ను - కామారెడ్డితో కలిపే రోడ్డు కూడా నీట మునగడంతో ట్రాఫిక్ స్తంభించింది. కామారెడ్డి గుండా వెళ్లే పలు రైళ్లను దక్షణ మధ్య రైల్వే దారి మళ్లించింది. కొన్నింటిని రద్దు చేసింది.

PTC /KR

RAJANARASIMHA

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈరోజు మెదక్ జిల్లా రామాయంపేట వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ ప్రాంతాలకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన ఒక వ్యక్తి మృత దేహాన్ని కనుగొన్నామని ఆ ప్రాంత వాసులకు తెలిపారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల నష్టపోయిన లోతట్టు ప్రాంత ప్రజలకు పూర్తి సహాయ, రక్షణ చర్యలు అందజేయాల్సిందిగా మంత్రి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు జరిగిన పంట, ఆస్తి నష్టాలను అంచనా వేయాల్సిందిగా కూడా ఆయన అధికారులను కోరారు.

PTC/MEDAK

RELIEF OPERATIONS

రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కొనసాగుతున్న సహాయ, రక్షణ చర్యల గురించి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని టెలిఫోన్ లో అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లాలో ఇప్పటికే సైనిక హెలికాప్టర్లను మోహరించి, సహాయ, రక్షణ చర్యలు చేపట్టామనీ, రాష్ట్రానికి కేంద్రం తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని బండి సంజయ్ హామీ ఇచ్చారు. మెదక్ జిల్లా రామాయణ్ పేట్ పట్టణంలోని ఎస్.సి మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్ భవనం నుంచి 350 మంది విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. కామారెడ్డిలోని జి.ఆర్ కాలనీలో ఎస్.సి వెల్ఫేర్ బాయిస్ రెసిడెన్షియల్స్ స్కూల్ నుంచి 200 మంది విద్యార్థులను ఎస్.డి.ఆర్.పి సిబ్బంది కాపాడింది. అలాగే ఎస్.సి, ఎస్.టి సంక్షేమ హాస్టల్ నుంచి 84 మంది విద్యార్థులను, జి.ఆర్ కాలనీలో చిక్కుకున్న 70 మంది నివాసులను అగ్నిమాపక సిబ్బంది కాపాడింది. కాగా, జగిత్యాలలోని కోరుట్ల మండలం, రామారావుపల్లె గ్రామం నుంచి ఒకరు, మెదక్ జిల్లా

వాడి గ్రామం నుంచి ఇద్దరు వ్యక్తుల జాడ తెలియడం లేదు. తెలంగాణ అగ్నిమాపక సేవల డైరెక్టర్ జనరల్ వై.నాగిరెడ్డి – కామారెడ్డి జిల్లాలో ఈ సహాయ, రక్షణ పనులను పర్యవేక్షిస్తున్నారు.

PTCs

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

FLOOD WATER

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా – చెర్ల మండలంలో - పెద్ద మిడిసిలేరులో తాలిపేరు ప్రాజెక్టు 24 గేట్లు ఎత్తి 44 వేల క్యూసెక్కుల వరద నీటిని ఈ మధ్యాహ్నం దిగువకు వదిలిపెట్టారు. ఛత్తీస్ ఘడ్ లో భారీ వర్షాల నేపథ్యంలో తాలిపేరు చెరువుకు భారీ ఇన్ ఫ్లో వచ్చి చేరుతోంది. ఈ నేపథ్యంలో చెర్ల, జూలూరిపాడు, చండ్రుగొండు, అన్నపురెడ్డి పల్లి, దమ్మన్నపేట్, అశ్వారావుపేట్, ములకాలపల్లి మండలాల్లో లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తంగా వుండాలని కోరారు. జిల్లాలోని రఘునాదపాలెం మండలంలో చింతగుర్తి బ్రిడ్జిపై  నుంచి వరద నీరు ప్రవహించడంతో చింతగుర్తి – కొర్లబోడు తండా మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

PTC – BKGM

రాజన్న సిరిసిల్ల జిల్లా

రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండలంలో ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న ఏడుగురు రైతులను సైనిక హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జిల్లాలోని

గంభీరావుపేట మండలం నర్మాలకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి జిల్లా కలెక్టర్, పోలీసు సుపరింటెండెంట్ వరద పరిస్థితిని వివరిస్తూ తీసుకుంటున్న సహాయ చర్యలను వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ...

(సౌండ్ బైట్ బండి సంజయ్)

పిటిసి రాజన్న సిరిసిల్ల

KTR

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరద పరిస్థితిని ఎదుర్కోవడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బి.ఆర్.ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు విమర్శించారు. భారీ వర్షాలకు ప్రాణాలు కోల్పోయిన ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల రూపాయల చొప్పున, అలాగే పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇల్లు లేక నిరాశ్రయులుగా మిగిలినవారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈరోజు పర్యటించిన తారక రామారావు – అక్కడి ప్రజలకు సాధ్యమైన అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ... వాతావరణ శాఖ పలుమార్లు ముందుగా హెచ్చరికలు జారీ చేసినప్పటికి నిర్లక్ష్యం చేసి, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

PTC/RS

KUNAMNENI

సిపిఐ పార్టీ నాల్గవ రాష్ట్ర సదస్సు ఈ రోజు హైదరాబాద్ లో ముగిసింది. కొత్తగూడెం శాసన సభ్యులు కూనమనేని సాంబశివరావు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా తిరిగి

ఎన్నికయ్యారు. హైదరాబాద్ పార్టీ కార్యాలయం మక్దూమ్ భవన్ లో విలేకర్లతో మాట్లాడుతూ సాంబశివరావు... సాగునీరు, రైతుల సమస్యలు, ప్రభుత్వ రంగాల పరిరక్షణకు తమ పార్టీ కృషి చేస్తోందని చెప్పారు. ఛండీగడ్ లో సెప్టెంబర్ 21 నుంచి 25వ తేదీ వరకు సిపిఐ జాతీయ సదస్సు నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. ఈ నెల 31వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో తమ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహిస్తామని కూడా ఆయన తెలిపారు.

PN

WEATHER

రాగల 24 గంటల్లో నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించి, ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, మహబూబ్ నగర్ తో పాటు, మరి కొన్ని జిల్లాల్లో కూడా ఇవే పరిస్థితులు వుంటాయని కూడా ఆ శాఖ తెలిపింది.

PN

మరణం

ఇండియన్ ఇన్ఫర్మేషన్ విశ్రాంత అధికారి, పత్రికా సమాచార కార్యాలయం హైదరాబాద్ మాజీ సంచాలకులు సి.జి.కె.మూర్తి ఈ ఉదయం తుది శ్వాస విడిచారు. ఆయన వయసు 79 సంవత్సరాలు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాద్ లో ఈ ఉదయం తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ పరిధిలోని యోజన మాసపత్రిక సహా పలు విభాగాల్లో సీనియర్ అధికారిగా ఆయన సేవలందించారు.

భద్రాద్రి కొత్తగూడెం

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీసు సూపరిండెంటెంట్ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ, ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలిపారు.

పిటిసి కొత్తగూడెం

**CLOSING**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**RAJANNA SIRCILLA:** Seven people trapped at Upper Maneru project in Narmala village of Gambhiraopet mandal in Rajanna Sircilla were safely rescued with the help of Army helicopters after a tense overnight operation. The stranded farmers had gone to graze cattle on the other side of the project yesterday when sudden floods cut off their return. District officials immediately swung into action, providing food and monitoring the situation through the night. District Collector Sandeep Kumar Jha and SP Mahesh B. Gite camped at the site personally supervising rescue operations and coordinating with the NDRF. This morning Army helicopters airlifted stranded farmers and brought them safely. Union Minister of State for Home Affairs Bandi Sanjay met the rescued villagers and congratulated the officials. (**SB**) PTC/RJS 11

**RELIEF OPERATIONS:** Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar today held a telephonic conversation with State Revenue Minister Ponguleti Srinivas Reddy regarding the ongoing relief operations in flood-hit areas of the state. During the call, Bandi Sanjay informed that an Army helicopter has already been deployed in the Nirmal district to carry out relief and rescue operations. He assured

the State Government of the Centre's complete cooperation. Earlier, Bandi Sanjay had contacted Defence officials over the delay in the arrival. Meanwhile, the Telangana Fire, Disaster Response and Emergency Services department in coordination with State Disaster Response Force (SDRF) personnel rescued 801 people stuck in the flood water in five districts in North Telangana since yesterday. These people were rescued from the areas inundated with rain water in Kamareddy, Medak, Rajanna Sircilla, Jagtial and Nirmal districts and sent to safe places. The highest number of people was rescued from Ramayanpet Town in Medak, according to a press statement. As many as 350 students in SC Women's Degree College Hostel in Ramayanpet Town in Medak district were shifted to a safe place. The Nirmal boat crew and SDRP personnel from Nizamabad rescued 200 students from SC Welfare Boys Residential School at GR Colony in Kamareddy. The fire crew rescued 84 students from SC, ST Welfare Hostel in the town and 70 people at GR Colony in the district. However, one person at Ramaraopalle village at Korutla mandal in Jagtial and two more persons at Wadi village in Medak district went missing. Telangana Fire Services Director-General Y Nagi Reddy supervised the rescue operations in Kamareddy district. PTCs 21

**FLOOD WATER:** Twenty-four gates of the Taliperu project at Peddamidisileru in Cherla mandal of Bhadadri-Kothagudem district were lifted this afternoon, releasing 44,000 cusecs of water downstream. The medium irrigation project, across the Taliperu river received heavy inflows following rains in Chhattisgarh. District authorities alerted residents of low-lying areas in Cherla, Julurupad, Chandrugonda, Annapureddipally, Dammanapet, Ashwaraopet and Mulkalapally mandals to remain vigilant. Floodwaters submerged low-level bridge at Chinthagurthi in Raghunadhapalem mandal, disrupting traffic on the Chinthagurthi–Korlabodu Thanda route. In Khammam district, Kandigunta pond at Ramakrishnapuram breached its limits, submerging the Khammam–Bonakal road under three feet of water. Vehicular movement was barred. PTC/BKGM 11